కళాశాల విద్యార్థుల కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ

# తీరని కోరిక

ఎమ్వీజీ కృష్ణమూర్తి బి. టెక్ (నాల్గవ సం॥)
ఏ. యు. ఇంజనీరింగ్ కాలేజి విశాఖపట్నం.

కోరికలందరికి వుంటాయి.

అందులో తీరని కోరికలుకూడ కొన్ని వుంటాయి.

అలాగే రామ్మూర్తికి ఓ కోరికవుంది.

ఆ కోరికే రామ్మూర్తి పాలిట పెద్ద తీరని కోరికయింది.

రామ్మూర్తి ఓ చిన్న ఆఫీసులో కొంచెం పెద్ద ఆఫీసరు. రామ్మూర్తికి పెళ్ళి అయింది. యిద్దరు పిల్లలుకూడ వున్నారు. అయితే రామ్మూర్తి తీరని కోరిక నోబుల్ ప్రయిజ్ సంపాయించాలనీకాదు, చంద్రమండలంలోకి ఎగరాలనీకాదు. అయితే మరి రామ్మూర్తి కోరికేమిటి?

సినిమా చూడాలని!

కేవలం సినిమా చూడడమే, రామ్మూర్తి తీరని కోరికంటే మీరు నమ్మరు. కాని నిజం అదే.

రామ్మూర్తికి అయిదేళ్ళనుండి సినిమాకు వెళ్ళాలనివుంది.

అయిదేళ్ళలో రామ్మూర్తి సినిమాకే వెళ్ళ లేదా? అని మీకు అనుమానం రావచ్చు.

రామ్మూర్తి సినిమాకు వెళ్ళాడు. కాని పెళ్ళాంతో వెళ్ళాలని అతని కోరిక. పెళ్ళయిన వాడు అయిదేళ్ళలో పెళ్ళాంతో కల్పి ఒక్క సినిమాకి వెళ్ళలేదా అని మీకు మళ్ళీ అనుమానం రావచ్చు.

రామ్మూర్తి పెళ్ళాంతో చాలాసార్లు వెళ్ళాడు కాని తమ పెళ్ళిరోజునాడు పెళ్ళాంతో కల్పి రామ్మూర్తికి సినిమాకి వెళ్ళాలని వుంది. అదే అతని తీరని కోరిక.

రామ్మూర్తి తీరని కోరిక తెల్సుకుని మీరు ఆశ్చర్యపడవచ్చు. కాని నిజం అదే.

రామ్మూర్తికి పెళ్ళయి అయిదేళ్ళయినా, తన చిన్న కోరికను తీర్చుకోలేకపోయాడు.

మొదటి సంవత్సరం పెళ్ళిరోజునాడు పెళ్ళాంకి తలపోటొచ్చింది. రెండో సంవత్సరం పెళ్ళిరోజునాడే మామగారు పోయారని టెలిగ్రామ్ వచ్చింది. మూడో సంవత్సరం అదే రోజున పెద్దకొడుక్కి జ్వరమొచ్చింది. నాల్గో సంవత్సరం కరకుగా అతని పెళ్ళిరోజునే నగరంలో కర్ఫ్యూపెట్టారు. అలా నాలుగేళ్ళూ రామ్మూర్తికి తన కోరిక తీర్చుకునే అవకాశం లేకపోయింది. అందుకే అతనికది తీరనికోరిక అన్పించింది.

యిది రామ్మూర్తికి పెళ్ళయిన అయిదో సంవత్సరం. ఈ రోజు అతని మేరేజ్ డే.

అసలు వారం రోజుల ముందే రామ్మూర్తి తమ పెళ్ళిరోజునాడు ఏంచేయాలో, ఎలా చేయాలో ప్రోగ్రాం వేసుకున్నాడు. అయితే అనుకోకుండా నిన్నరాత్రి రామ్మూర్తి యింటికి పిల్లా, పీచుతో కల్పి మొత్తం పదిమంది చుట్టాలు వచ్చారు. వాళ్ళను చూడగానే రామ్మూర్తికి పైప్రాణాలు పైనే పోయాయి. వెధవ దిక్కుమాలిన ఘులా ఒక్కరోజు ఆగి రాకూడదు అని రాత్రంతా వాళ్ళను మనసు లోనే తిట్టుకున్నాడు, తన ప్రోగ్రాంని పాడు చేసినందుకు.

రామ్మూర్తి వచ్చిన చుట్టాలతో కల్పి సినిమాకు వెళ్ళకూడదా?

వెళ్ళవచ్చు. కాని రామ్మూర్తి కోరిక అది కాదు గదా! కేవలం తను, భార్య మాత్రమే వెళ్ళాలి. చేసేదేం లేక, వాళ్ళందర్నీ మళ్ళీ తిట్టుకుంటూ ఉదయాన్నే ఆఫీసుకు వచ్చేశాడు రామ్మూర్తి.

రామ్మూర్తి ఆఫీసుకు వచ్చిం దగ్గర్నుంచి అందర్నీ దంచేస్తున్నాడు. 'ఆ ఫైలేది, ఈ లెటర్ ఇంకా ఎందుకు పంపించలేదు' అంటూ ఎగిరిపోతున్నాడు. ఒక్కమాటలో చెప్పా



బట్టలను ఆఖరుసారి జాడించునపుడు కొంచెము రానిపాల్ వేయండి.
అపుడు చూడండి...బట్టలపై మెరిసే తెలుపు! రానిపాల్ తెలుపు!
తెల్లటి బట్టలు ఏవైనా కాని—నూలు, సింథెటిక్ మరియు మిశ్రమ
బట్టలు రానిపాల్‌తో మెరుస్తూ వుంటాయి.
నియమానుసారంగా రానిపాల్‌ను వేయండి...
తెలుపు చూడండి, చూపండి!


నూలు దుస్తులకు
రానిపాల్®
సింథెటిక్ మరియు మిశ్రమ దుస్తులకు
రానిపాల్® ఎస్.
Shilpi SG-2A/78 Tel

లంచే రామ్మూర్తి ఈ రోజు ఆఫీసుకు వచ్చి పులై పోయాడు. రామ్మూర్తి ఆవేశానికి కారణం ఎవరికీ తెలియలేదు, ఆఫీసులో. ఆఖరుకి సువర్ణకి కూడా.

సువర్ణ ఆ ఆఫీసులో టైపిస్టు.

చదువుకునే రోజుల్లో రామ్మూర్తి సువర్ణను ప్రేమించాడు. పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. కాని రామ్మూర్తి తన నిర్ణయం తెలిపేటప్పటికి సువర్ణకి పెళ్ళి నిశ్చయమైపోయింది. ఆ తర్వాత రామ్మూర్తి పై చదువులు చదువుకోడం, ఆఫీసరయి సువర్ణ టైపిస్టుగా వున్న ఆఫీసుకే రావడం జరిగాయి.

ఆందువల్ల రామ్మూర్తి తన విషయాలన్నీ సువర్ణతో చెప్పేవాడు. సువర్ణ కూడా ఆఫీసరు తన 'ఫ్రెండే' అని 'ఈజీ'గా తీసుకోక, ఆఫీసు అవర్సులో తన పని చేసుకుని, లంచ్ అవర్లో మాత్రం రామ్మూర్తి దగ్గరకు వచ్చి కబుర్లు చెప్పేది.

అయితే నిన్ననే రామ్మూర్తి చెప్పాడు సువర్ణతో తను రేపు శలవు పెడుతున్నానని. అందుక్కారణం సువర్ణకు తెలుసు. అయినా అది కూడా చెప్పాడు రామ్మూర్తి. కాని అలా శలవు పెడతానని చెప్పిన మనిషి యిలా ఆఫీసుకు వచ్చేయటం, అందరిమీద పులై పోవడం సువర్ణకు ఆశ్చర్యాన్ని కలిగించాయి.

అందుకే లంచ్ అవర్లో ఆ మాటే సువర్ణ రామ్మూర్తిని అడిగింది 'అదేమిటి మూర్తీ ఈ రోజు శలవుపెడతానని చెప్పి, ఆఫీసుకు వచ్చేశావేం?' అని.

రామ్మూర్తి మాట్లాడలేదు.

మళ్ళీ సువర్ణే అంది 'హాయిగా పెళ్ళిరోజు పూట పగలంతా యింటిదగ్గరే హేపీగా వుండి, రాత్రి ఏ సినిమాకో వెళ్ళక, ఆఫీసుకు వచ్చావేమిటి?'

'మొదట అలాగే అనుకున్నాను. కాని వీలవలేదు' రామ్మూర్తి చెప్పాడు.

'ఆదేం' సువర్ణ ఉత్సాహంగా అంది.

రామ్మూర్తి చాలాసేపు ఏ మాటా చెప్పడమా, మానడమా అని ఆలోచించాడు. చివరికి 'తన సువర్ణే కదా! ఎన్నిసార్లు పార్కుల్లో కూర్చుని కబుర్లు చెప్పుకోలేదు! ఎన్నెన్ని విషయాలు మాటలాడుకోలేదు తామిద్దరూ! అలాంటప్పుడు ఈ విషయం చెప్పడంలో తప్పేముంది' అని నిర్ణయించుకుని,

తన తీరని కోరిక సంగతి, నిన్న బంధువులు యింటికి రావటం, తన మూడ్స్ పాడవడం అన్నీ చెప్పేశాడు రామ్మూర్తి.

రామ్మూర్తి మాటలు విని సువర్ణ తెగ నవ్వింది. ఆఖరకు అంది 'మూర్తీ, మీ ఆవిడతో ఎలాగూ సినిమాకు వెళ్ళలేక పోయావు. కనీసం నాతోనన్నా వస్తావా యివాళ' అని.

రామ్మూర్తి ఆలోచనలో పడ్డాడు. చదువుకునే రోజుల్లో చాలాసార్లు తను సువర్ణతో కల్సి సినిమాలకు వెళ్ళాడు. అప్పటికింకా సువర్ణకి పెళ్ళి కాలేదు కాబట్టి అది వేరే సంగతి. ఇప్పుడు పెళ్ళయి, భర్తవున్న సువర్ణతో తను సినిమాకు వెళ్తే బాగుంటుందా? అని అనుకున్నాడు చాలాసేపు.

ఆలోచించి ఆలోచించి, తెలిసి తెలియనట్టుగా అన్నాడు 'నీకివాళ వీలుంటుందా' అని.

రామ్మూర్తి అందీ అందగా ఆ మాట అన్నా, సువర్ణకు మాత్రం అర్థమైపోయింది. అందుకే అంది 'యివాళంతా నాకు తీరికే. ఎందుకంటే మా ఆయన కేంప్ వెళ్ళారు. ఇంట్లో ఒక్కర్తిని వుండాలంటే పరమ బోర్. అదీ కాకుండా ఈ రోజే నా ఫేవరేట్ మూవీ 'అలుమగలు' దుర్గా టాకీసులో రిలీజయింది. దానికి వెళ్దాం. ఏమంటావు!' అని.

'అలాగే నీ యిష్టం' అన్నాడు రామ్మూర్తి.

'కాని ఒక్క మాట. ఈ రోజు మాత్రం మన సినిమా ప్రోగ్రాంకి ఒక్క పైసా కూడా నువ్వు ఖర్చుపెట్టడానికి వీల్లేదు. తెల్సిందా?'

'అదేం' రామ్మూర్తి అన్నాడు.

'నీ మేరేజ్ డే సందర్భంగా ఈ రోజు ఈ చిన్నపార్టీ నేనివ్వాలనుకుంటున్నా' నవ్వుతూ అంది సువర్ణ.

రామ్మూర్తి కూడ సన్నగా నవ్వేశాడు.

రామ్మూర్తి మధ్యాహ్నమంతా వుషారుగానే వున్నాడు, 'తన కోరిక తీరకపోయినా కనీసం సినిమాకైనా వెళ్ళగల్గుతున్నందుకు.'

మధ్యాహ్నం మూడు గంటలయింది.

సువర్ణ స్ప్రింగుడోర్సు తెరుచుకుని రామ్మూర్తి దగ్గరకు వచ్చింది. 'మూర్తీ యింట్లో కొంచెం పనివుంది. పెర్మిషన్ కావాలి.'

'ఓ. కె' అన్నాడు రామ్మూర్తి.

'ఆ బైదిబై, సినిమాకు టిక్కెట్లు తెప్పించాను. సినిమాకు నేను రావడం కొంచెం లేటు అవుతుందేమో. అందుకే ఈ టిక్కెట్టు నీ దగ్గరే వుంచు. నేను మాత్రం మూవీ ప్రారంభమయేసరికి వచ్చేస్తాలే. నువ్వు కూడా వచ్చెయ్. మరిచిపోకేం' అని రామ్మూర్తికో టిక్కెట్టు యిచ్చి—యింటికి వెళ్ళిపోయింది సువర్ణ.

సాయంత్రం ఆరయింది. రామ్మూర్తి ఇంటికి వెళ్ళకుండా, అప్పటివరకు ఆఫీసులోనే గడిపేశాడు. తలా గట్రా దువ్వుకుని, నీటుగా తయారై, రామ్మూర్తి సగం సంతోషంతోనే థియేటరుకు చేరాడు ఆరున్నర అయేసరికి. కాని అప్పటికే జనాలంతా థియేటరులోకి పోయారు. న్యూస్‌రీలు మొదలెట్టారు. రామ్మూర్తి గబగబా తన టికెట్టు నంబర్ చూసుకుని థియేటర్‌లోకి వెళ్ళాడు. తనసీటు ఖాళీగవుంది. ప్రక్కసీట్లో మాత్రం యెవరో ఆడమనిషి కూర్చుంది కాని ఆవిడ మాత్రం సువర్ణ కాదని తేలిపోయింది. మరయితే సువర్ణ ఏమయినట్టు???

'ఏమయితేనేం, ముందు తను కూర్చోక పోతే వెనకవాళ్ళు తిడతారు' అనుకుని రామ్మూర్తి తన సీటువేపుకు నడిచాడు. రామ్మూర్తి తన సీటులో కూర్చోబోతుండగా 'యింతాలస్యం చేశారేం? యింకా మీరొస్తారో రారో అని కంగారుపడుతున్నాను. అయినా యిదేం పనండీ. ఉదయమే చెప్పచ్చుగా, ఫస్టుషోకి సినిమాకి వెళ్దామని. సువర్ణగారొచ్చి నాల్గుగంటలకు చెప్పారు 'మీరు సినిమాకి రమ్మన్నారని.' అప్పట్నుంచి ఎంత గబగబా తెమిలినా, యిక్కడకొచ్చేటప్పటికి ఆరుంపావు అయింది. తీరా యిక్కడికి వచ్చేసరికి మీరు కనబడలేదు....' అంటూ ప్రక్కనున్న ఆవిడ ఏదో చెప్తోంది.

ఆ ప్రక్కనున్నావిడ యెవరో కాదు. రామ్మూర్తి పెళ్ళాం. ఆశ్చర్యంతో తన సీట్లో కూలబడ్డ [illegible] రామ్మూర్తికి, ముందు సీటులో [illegible]న, నవ్వుతూ తనవైపే చూస్తున్న సువర్ణ, ఆమె భర్త కనబడ్డారు. □


# WANTED

ప్రభుత్వ కార్యాలయములందు, బ్యాంకులందు యితర వాణిజ్యశాఖలందు Accountants, Clerks, Cashiers, Junior Assistants, ఉద్యోగములు పొందుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను. శిక్షణా కాలము 3 నెలలు. రు. 150/- చొ॥న స్కాలర్‌షిప్ ప్రతి అభ్యర్థికి యివ్వబడును. ఉత్తీర్ణులైన అభ్యర్థులు నెలకు రు. 450-680/- వరకు జీతము పొందుటకు అర్హులు.

అర్హతలు: S.S.C. Passed To Degree of a recognised School or University. వయస్సు: 18-28 సం॥ (S.C./S.T. వారికి 31 సంవత్సరం)

1. BANKING (200 Vacancies) 2. ACCOUNTANCY (240 Vacancies)

శిక్షణాకాలమందు ఉచిత హాస్టలు వసతులు లభించును. PROSPECTUS మరియు APPLICATION FORM కొరకు రు. 3/-M. O. Or Postal order పంపి పొందవచ్చును.

N. B :పోస్టలు మూలముగా కూడ శిక్షణ కలదు.

**PRINCIPAL, T.E.T. COLLEGE**

P. H. ROAD, KOYAMBEDU, MADRAS-602102